## మెగా హెల్త్ క్యాంప్‌ను సందర్శించిన భువనగిరి ఎమ్మెల్యే శ కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి టౌన్ ఆగస్టు 7 (తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కుంభం ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కుంభం కీర్తి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, భువనగిరి పట్టణ 22వ వార్డు కౌన్సిలర్ జాలిగాం విఘ్నేష్ ఆధ్వర్యంలో దివ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో నీలాద్రి హాస్పిటల్, అభినవ్ కంటి దవాఖాన వైద్య బృందాలు ప్రజలకు ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు అందించడంతో పాటు రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించాయి. ఈ సందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే గారు పరిశీలించి వైద్యులను, నిర్వాహకులను అభినందించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం గొప్ప సేవ అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రక్తదాతలను అభినందించి, "రక్తదానం మహాదానం... ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడుతుంది" అని పేర్కొన్నారు. యువత అధిక సంఖ్యలో స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి--రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి పోతంశెట్టి మంజుల--వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి శ్రీరేఖ--బాబురావు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నీలాద్రి హాస్పిటల్, అభినవ్ కంటి దవాఖాన వైద్య బృందాలు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలి.

**పిఆర్సి ని ప్రకటించి పెండింగ్ డిఆర్ మంజూరు చేయాలి.**

**ఎస్ జి పి ఐ టి నేతలు మేరీ ఏసుపాదం పరిష పుల్లయ్య.**



**ఖమ్మం ఆగస్టు 7 తొలి వార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఫిన్షనర్ల పట్ల నిర్లక్ష్యం వీడి సమస్యలు సత్వారం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఎస్జీబీఏటి రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసు పాదం పరిస పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్సి పెండింగ్ డిఆర్ ఉద్యోగ విరమణ బకాయిలు చెల్లింపు హెల్త్ కార్డులు సత్వర అందజేసి నదులు రహిత వైద్యం అందించాలని ప్రత్య కోపాధ్యాయులకు నోషనల్ రిక్రూమెంట్ మంజూరు తో పాటు పెన్షనర్ల కోసం ప్రత్యేక డైరెక్టర్ చేయాలని తాము కోరుతున్నామని మేరీ ఏసు పాదం పరిష పుల్లయ్య తెలిపారు. హైదరాబాద్ ఇందిరా పార్కులో పెన్షనర్ల సమస్యలతో పాటు పిఆర్సిడిఏ నగదురహిత వైద్యం కోసం పెన్షనర్ల జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వ ఫింషనర్లు వేలాది మంది ధర్నా చేశారని ఇప్పటికైనా ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఎస్జీపిఏటి నాయకులు కోరారు. పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారానికై ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నారని పెన్షనర్లు ఉద్యమాలు ఉధృతం కాకముందే సమస్యలు పరిష్కరించాలని ఎస్జీపిఏటి నాయకులు కోరారు. ఈరోజు హైదరాబాదులో జరిగిన పెన్షనర్ల మహాధర్నాలో ఖమ్మం జిల్లా నుండి పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. హైదరాబాదులో జరిగిన పింఛనర్ల మహా ధర్నాకు ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్న పెన్షనర్లకు ఎస్జిపిఐటి రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసు పాదం జిల్లా అధ్యక్షులు పరిష పుల్లయ్య జిల్లా కార్యదర్శి రాయల రవికుమార్ నాయకత్వం వహించారు. ధర్నాలు ఎస్జిపిఐటి నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు భాస్కరాచారి కన్నెగంటి కృష్ణమూర్తి పొడుగుసు వెంకటేశ్వర్లు బెల్లం రాధాకృష్ణమూర్తి మధుకర్ రెడ్డి ఉడుగు సుధాకర్ ఎండి హుస్సేన్ ప్రసాదరావు మనోహర్ రాజు నాగిరెడ్డి వీరభద్రరావు కమల రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన జూనియర్ సివిల్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ న్యాయవాది వాకిటి నర్సింహా రెడ్డి



**చౌటుప్పల్,ఆగష్టు07 (తొలివార్త) :** చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టుకు నూతనంగా నియమితులైన జూనియర్ సివిల్ జడ్జి శాలిని గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ంగా బాధ్యతలు స్వీకరించిన చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి శాలినిని చౌటుప్పల్ కోర్టు ప్రభు త్వ న్యాయవాది వాకిటి నర్సింహా రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్కను అంద జేసి,( పత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట న్యాయవాదులు పాల పరమేష్,శ్రీకాంత్ లు ఉన్నారు.

## నాలుగో తరగతి చదువుతున్న పిల్లాడికి కనీసం... అ... అక్షరం... రాధా!

**ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆగ్రహం**





**భద్రాద్రి జిల్లా ఆగస్టు 7 (తొలి వార్త) :** దమ్మపేట మండలంలో పాకలగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు,వెళ్లి అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, క్లాస్‌రూమ్‌లలోకి వెళ్లి స్కూలు విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే, నాలుగోవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని పిలిచి బోర్డు మీద.... అ..... అక్షరం.... రాయమనగా, పాఠశాలలో చదువుతున్న పిల్లవాడు... కనీసం.... అ..... ఆ..... అనే అక్షరాలు కూడా, బోర్డు,పై,రాయడం,రాకపోవడంతో, ఎమ్మెల్యే జారే ఆది నారా యణ. ప్రభుత్వ పాఠశాలలో చదువులు నేర్పుతున్న ఉపాధ్యాయులపై ఆగ్రహం,వ్యక్తం,చేశారు. ఎమ్మెల్యే , ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, సర్కారు.... బడుల్లో.... చదువులు.... ఇంత దారుణంగా.... ఉంటాయా? అంటూ, స్థానిక ఎమ్మెల్యే, జారే ఆదినారాయణ ప్రభుత్వ పాఠశాల టీచర్లకు గట్టిగా క్లాస్ తీసుకున్నారు.

## మూల మలుపు లో అడ్డుగా ఉన్న ఇల్లును తొలగించి రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలి

**ప్రమాదాలు జరిగితే ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరు?**

**బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ డిమాండ్**





**భద్రాద్రి జిల్లా ఆగస్టు 7 (తొలి వార్త) :** అశ్వాపురం మండల ప్రజల ప్రాణాల కంటే ఓ వ్యక్తి ఇల్లు ముఖ్యమా? అంటూ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అశ్వాపురం ప్రధాన రహదారి సెంటర్ మొదలుకొని గొందిగూడెం, తుమ్మలచెరువు, గ్రామాల మీదుగా మొండికుంట వైపు వెళ్లే రహదారి విస్తరణ పనుల్లో భాగంగా, అశ్వాపురంలోనీ ఆయుర్వేద ప్రభుత్వ వైద్యశాల సమీపంలోని మూలమలుపు వద్ద, తరచుగా ప్రమాదాలకు కారణమవుతున్న,తాళ్ల,హరిప్రసాద్, టైలర్ షాపు ఇంటిని వెంటనే తొలగిం చాలని డిమాండ్ చేస్తున్నామని తెలుపుతూ, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామ కృష్ణ మాట్లాడుతూ ఆర్ అండ్ బీ, శాఖ సంబంధిత, అధికారులు, గ్రామపంచాయితీ,స్థానిక ప్రజాప్రతినిధులు. ప్రజల కోసం.. ఎవరికీ అన్యాయం జరగకుండా... ఇంటి యజమానికి కూడా న్యాయ బద్ధం గా (నష్ట పరిహారం) అందించి, తప్పనిసరిగా, అసం పూర్తిగా మిగిలిపోయిన రోడ్ వెడల్పు పనులు చేసి, ప్రజల కు ఉపయోగ ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని దీని వలన, ఇంటి యజమానికి కానీ ప్రజానీ కానికి ఎవరికీ ఇబ్బంది ఉండదన్నారు. మూలమలుపు వద్ద రోడ్డుకి ఇల్లు ఆనుకొని రహదారి ఇరుకుగా, ఉండటంతో, ఎదు రెదురుగా, వచ్చే వాహనాలు కనిపించక పోయేసరికి ద్విచక్ర వాహనదారులు, గాని ఆటోలు, కార్లు, లారీలు, తిరగడం వల్ల ప్రజలు,నిత్యం,భయాందోళనలతో ప్రయాణిం చాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు.. ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రభుత్వ,నిధులతో, చేపడు తున్న రోడ్డు విస్తరణ పనులను ఒక్క ఇంటి కారణంగా, నిలిపి వేయడం సరికాదన్నారు. ప్రజల,రాకపోకలకు, వాహనదారుల భద్రతకు ఆటంకంగా మారిన నిర్మాణాన్ని తొలగించి వారికి తగిన నష్ట పరిహారం అందించి రహదారి పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అధి కారులు ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడి స్పందించకపోతే ప్రజల తరఫున మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్దల రామ కృష్ణ , దళిత సంఘాల నాయకులు, మేకల భాస్కర్, హెచ్చరించారు. "ప్రమాదం జరిగి ప్రాణాలు పోయిన తర్వాత పరామర్శలు చేయడం కాదు.. ముందే చర్యలు తీసు కుని ప్రాణాలను కాపాడాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత, ప్రజా సంఘాల నాయకులు మడిపల్లి రమేష్, మడిపల్లి రమణయ్య, అరసవిల్లి పవన్, నరేష్ వరప్రసాద్,నాగేష్, కందుల సాయి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ గలిగే చంటి మృతి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు.



**జూలూరుపాడు ఆగస్టు 7 తొలి వార్త :** జూలూరుపాడు మండల కేంద్రంలో గుండెపుడి గ్రామపంచాయతీలో రామచంద్రాపురం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ గలేగే చంటి (లక్ష్మయ్య) అనారోగ్యంతో మరణించడంతో వారి ఇంటికి వెళ్లి ఆయన పార్థివదేహానికి వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు. ఈ సందర్భంగా వారి మరణం పట్ల సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సొసైటీ మాజీ చైర్మన్ కృష్ణమూర్తి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చాపలమడుగు రామ్మూర్తి యాదల పల్లి వీరభద్రం తాళ్లూరి రామారావు పోతురాజు రామారావు బుడిబుడి ప్రతాప్ గుమ్మడి మహేష్ వీరస్వామి పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకులో అవినీతిపై విచారణ చేపట్టి దోషులపై చర్యలు తీసుకోవాలి

**సిపిఎం పార్టీ రైతు సంఘం నాయకులు బాల నరసయ్య డిమాండ్**





**భద్రాద్రి జిల్లా ఆగస్టు 7 (తొలి వార్త) :** అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు గ్రామంలో సిపిఎం పార్టీ రైతు సంఘం సీనియర్ నాయకులు స్వర్గం బాల నర్సయ్య, ఇంటిదగ్గర, ఏర్పాటుచేసిన సమా వేశంలో విలేకరులతో, మాట్లాడుతూ నెల్లిపాక సొసైటీ సహకార సంఘంలో జరిగిన అవకతవకలపై విచా రణ చేపట్టి దోషులుగా తేలిన వారిపై చర్యలు తీసుకోవాలని. డిమాండ్ చేస్తూ దోషులని తేలి దోచు కున్న వారి ద్వారా, అధికారులు, రికవరీ చేయవలసిందిగా తెలంగాణ రైతు సంఘం తరఫున ప్రభుత్వాన్ని డిమా ండ్ చేస్తున్నాం అని ఉన్నారు. త్వరలో ఆఖిలపక్షం ఏర్పాటు చేసి, నెల్లిపాక సహకార సంఘం లో జరిగిన, అవినీతి అక్రమ అవకతవకలపై త్వరలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించి దోషులుగా తేలిన వారిపై తగు చర్య తీసుకొనుటకు భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా కలెక్టర్ అంకిత్ ని కలుస్తామని తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు స్వర్గం బాల నరసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు బద్దం శంబిరెడ్డి రైతు సంఘం నాయకులు గొడుగు వెంకన్న స్వర్గం వీర రాఘవులు మల్లెల మడుగు సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి దండిరాములు, పినికేసి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ట్రేడర్స్ సెల్ కార్యవర్గ సభ్యునిగా చలమయ్య నియామకం



**తుర్కపల్లి ,ఆగస్టు 7 (తొలి వార్త) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ట్రేడర్స్ సెల్ కార్యవర్గ సభ్యునిగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు కందుకూరి చిన్న చలమయ్యను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి రాష్ట్రస్థాయిలో సేవ చేసే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ట్రేడర్స్ సెల్ కన్వీనర్ ఉప్పల డాక్టర్ ఉప్పల శారద, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ,జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్, రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ట్రేడర్స్ సెల్ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, వ్యాపార వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వ్యాపార వర్గాలు విస్తృతంగా తీసుకెళ్ళేందుకు అంకితభావంతో పనిచేస్తానని అన్నారు

## నూతన ఎస్సైని సన్మానించిన సర్పంచులు



**తుర్కపల్లి, ఆగస్టు 7 ( తొలి వార్త) :** తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శివకృష్ణను, బదలీపై వెళ్తున్న ఎస్సై తక్యుద్దీన్ ను మండల కాంగ్రెస్ సర్పంచులు, సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచులు బొత్త రాములు, రాజారాం నాయక్ ,ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ జింకల ఎల్లేష్ యాదవ్, నాయకులు బానోతు వీరన్న నాయక్, శివరాత్రి జహంగీర్, దొమ్మాట బాబు ,భాస్కర్ నాయక్, బాల మల్లు యాదవ్ ,పట్టు నాయక్, ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు, బొత్త దయానంద్ ,తదితరులు పాల్గొన్నారు.

## హత్య యత్నంకేసులో మహిళకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష

**వలిగొండ ఆగస్టు 7 (తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా హత్యాయత్నం కేసులో నిందితురాలికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ రామన్నపేట అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

వలిగొండ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 91/2019, ఐపీసీ సెక్షన్ 307 కింద నమోదైన కేసుకు సంబంధించి ఎస్సీ నంబర్ 19/2021లో ఈ తీర్పు వెలువడింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2019 మే 27న ఫిర్యాదుదారు సిరికొండ గోపి, నిందితురాలు బురుగు పద్మ కుమారుడు తన సోదరిపై లైంగిక దాడికి పాల్పడ్డాడనే ఆరోపణలపై పద్మను ప్రశ్నించారు. దీంతో ఆగ్రహించిన పద్మ ఇంటి నుంచి కొబ్బరికాయలు కోసే కొడవలిని తీసుకువచ్చి గోపిపై దాడికి ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సమయంలో గోపిని రక్షించేందుకు అతని సోదరి అడ్డుపడటంతో ఆమె వేలికి రక్తగాయం కాగా, గోపి ఎడమ చేతికి కూడా గాయం అయినట్లు పేర్కొన్నారు.

ఈ ఘటనపై వలిగొండ పోలీస్ స్టేషన్‌లో ఐపీసీ సెక్షన్ 307 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం కేసులో ఏకైక నిందితురాలైన బురుగు పద్మ (45), వలిగొండ గ్రామం నేరస్థురాలిగా నిర్ధారించబడగా, కోర్టు ఆమెకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది.

కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా బి. వరలక్ష్మి, ఎస్.బ కృష్ణవేణి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు అధికారి పి. శివనాగ ప్రసాద్ ప్రస్తుతం నాగోలు పోలీస్ స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వలిగొండ ప్రస్తుత ఎస్ఐ వి. యుగేందర్, లైజన్ ఆఫీసర్ డబ్ల్యూపీసీ-4579 పి. అశ్విని, సీడీఓ పీసీ-3060 ఎ. రామాచారి తదితరులు కేసు ప్రక్రియలో భాగస్వాములయ్యారు.

## అల్లాపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు





**చౌటుప్పల్,ఆగష్టు07 (తొలివార్త):** చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామ సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచి మంజుల రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో 01-07 తారీకు వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తల్లిపాలల్లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. కావునా డెలివరీ అయిన ప్రతి తల్లి గంటలోపు బిడ్డకు ముర్రు పాలు పట్టించాలి. అలాగే ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలనే పట్టించాలని కోరారు. తల్లి పాలు పట్టించడం వల్ల తల్లి ఆరోగ్యంగా ఉంటుంది. పాలు తాగడం వల్ల బిడ్డ కూడ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా ఆరు నెలల దాటిన తర్వాత అంగన్ వాడి కేంద్రాలలో లభించే అద్భుతమైనటువంటి పోషకాహారాన్ని బిడ్డలకు అందించాలని, పాలు,గుడ్లు పప్పన్నం, ఆకుకూరలు,కూరగాయలు అలాగే బాలమృతం ఆహారం ఇలా పౌష్టికాహారాన్ని అందరూ తల్లులు తమ బిడ్డలకు అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం అనంతరం సర్పంచ్ మంజుల రెడ్డి చేతుల మీదుగా పిల్లలకు యూనిఫాంలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి,వార్డు సభ్యులు సుమిత్ర పెద్దిరెడ్డి,భూతం లింగస్వామి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యు రాలు అరుణ,అంగన్ వాడి టీచర్ అమృత,ఆశా వర్కర్ దివ్యశ్రీ,తల్లులు గర్భిణీలు, బాలింతలు,గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ శిక్షణ




**గుర్రంపోడు:ఆగస్టు 07: (తొలివార్త) :** గ్రామీణ ప్రాంతాల్లోని పేద నిరుద్యోగ యువతీ యువకులకు అండగా నిలిచేందుకు బుసిరెడ్డి ఫౌండేషన్ అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ మరియు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం అభ్యర్థుల కోసం 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నల్గొండలోని హైదరాబాద్ రోడ్డులో గల 'భవిత ఇన్స్టిట్యూట్' లో ఈ క్లాసులు నిర్వహించనున్నారు. ఈ ఉచిత శిక్షణకు అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఈనెల 16 ఆగస్టు 2026 ఉదయం 10:00 గంటలకు భవిత ఇన్స్టిట్యూట్ లో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి 19 ఆగస్టు 2026 నుండి ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉచితంగా తరగతులు నిర్వహిస్తారు. అర్హులైన గ్రామీణ పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 7893262654, 9177668477 నంబర్లలో సంప్రదించాలని ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు.

## ఉపాధ్యాయుల నల్ల బ్యాడ్జీల నిరసన- ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలపై పోరాటం



**గుర్రంపోడు, ఆగష్టు 07 : (తొలివార్త) :** యూ.ఎస్.పి.సి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉపాధ్యాయ మరియు విద్యా రంగంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం దశల వారీ పోరాట కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గుర్రంపోడు మండలం పిట్టలగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయిలోనే ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరూ ఒకతాటిపైకి వచ్చి, పాఠశాల విరామ సమయంలో (ఇంటర్వెల్) నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, ఉపాధ్యాయుల హక్కుల రక్షణకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంజుల, యాదగిరి రెడ్డి, సైదయ్య, సునీల్, అశోక్ రెడ్డి, దస్తగిరి, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, నరసింహ, శ్రీధర్ రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తొలివార్త
శనివారం 08 - 08 - 2026

## హరిశంకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మేడిపల్లి, ఆగస్టు 07; (తొలి వార్త) :** విషాదంలో ఉన్న దొంతిరి సంజీవ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా, మోటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామానికి చెందిన మేడిపల్లి మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తండ్రి, దివంగత దొంతిరి సంజీవ రెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఇక్కుర్తిలోని వారి నివాసానికి వెళ్లారు.సంజీవ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించిన ఆమె, అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సానుభూతి తెలిపారు. సంజీవ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## అక్షర పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు



**తుర్కపల్లి, ఆగస్టు 7 (తొలి వార్త) :** తుర్కపల్లి మండల కేంద్రంలోని అక్షర అప్పర్ ప్రైమరీ స్కూల్ లో శుక్రవారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు పోతరాజు వేషధారణలతో ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని, సాంప్రదాయాల గురించి విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో.డైరెక్టర్లు సంతోష్ కుమార్, బింగి కృష్ణ, ఉపాధ్యాయులు సంతోషి ,రాధా, రామలీల, లతా, ఉషాశ్రీ, శ్రావణి, సంగీత, సుప్రియ, శిరీష, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ముస్కు నరేందర్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్,ఆగష్టు07 (తొలివార్త) :** చౌటుప్పల్ మండలం దామెర శివారులోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి మామగారు ముస్కు నరేందర్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని,నరేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత,చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,మరియు చౌటుప్పల్,నారాయణపురం మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురువాలని మహిళలతో కలిసి కప్ప కావడి సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్



**చౌటుప్పల్,ఆగష్టు07 (తొలివార్త):** చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి,రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుతూ గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా కప్ప కావడి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా కార్యదర్శి,గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కావడిపై ఊరేగించిన కప్పపై నీళ్లు పోశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో మంచి వర్షాలు కురిసి రైతుల పంటలు సమృద్ధిగా పండాలని,గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,యువతీ యువకులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడద ప్రయాణికులకు ఇబ్బందులు



**నూతనకల్ ఆగస్టు 07 తొలి వార్త :** నూతనకల్ మండల కేంద్రంలోని సూర్యాపేట - దంతాలపల్లి ప్రధాన రహదారిపై వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తుండడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కాలినడకన వెళ్లే వారు, ద్విచక్ర వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో సమస్య మరింత తీవ్రమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

## పలు అంశాలపై మహిళా కమిషన్ చైర్మన్ కు బాధిత మహిళల ఫిర్యాదు.

**ఖమ్మం ఆగస్టు 7 తొలి వార్తా :** పలువురు బాధిత మహిళలు పలు అంశాలపై వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ విజయలక్ష్మి కి ఫిర్యాదు చేశారు. ఇటీవల జనగాం జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం సందర్భంగా ఖమ్మం జిల్లా నుండి విచ్చేసిన పలువురు బాధిత మహిళలు తమ సమస్యలపై ఆమెకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వీరనారీమణుల ఆశయ సాధన సమితి విడుదల చేసిన వినత పత్రాలలో పేర్కొన్న అంశాలు ఈ విధంగా ఉన్నాయి. సభ్యురాలు చిట్యాల శ్వేతకు సంఘం అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఖమ్మం జిల్లాలోని రఘునాధపాలెం మండలం పువ్వాడ ఉదయ నగర్ ప్రాంతానికి చెందిన వివాహిత షేక్ జహీదా వేగమును ఆమె భర్త ఇస్మాయిల్ కాపురానికి తీసుకొని వెళ్లకపోవడం శారీరిక మానసిక హింసలు పెట్టడంపై పోలీసు కేసులు నమోదు కావడం అనంతరం పెద్ద మనుషుల సమక్షంలో ఆమెకు న్యాయం చేస్తామని ఉద్దేశంతో ఆమెకు ఒక ప్లాట్ రాసి ఇవ్వటం పిల్లల పోషణ పోషణ నిమిత్తం ప్రతినెల కొంత డబ్బులు ఇవ్వటం తాకట్టు పెట్టిన నగలు విడిపించి అప్పజెప్పడంపై హామీలు ఇవ్వడమే కాకుండా పెద్దమనుషుల సమక్షంలో ఒప్పంద పత్రాన్ని కూడా రాసిచ్చి మోసం చేయడం పై మహిళా కమిషన్ దృష్టి సారించి జహీదా బేగం కు న్యాయం చేయాలని వినత పత్రంలో పేర్కొన్నారు. అదే పువ్వాడ ఉదయ్ నగర్ లో కాశ పోయిన అలివేలు మంగ ఓర్సు రంగమ్మ బత్తుల సుభద్ర భక్తుల నాగేంద్ర జోగు భాగ్యమ్మ లతో వందనపు రత్నకుమారి మధ్య జరిగిన వివాదంలో కోర్టులో కేసు నడుస్తుండగా



ఏమాత్రం సంబంధంలేని భూక్య ఉపేంద్ర బాయి కు నోటీసు పంపించడం పై మహిళా కమిషన్ దృష్టి పెట్టి తగిన న్యాయం చేకూర్చాలని అన్నారు. రత్నకుమారి అనే మహిళ కొవ్వడ ఉదయ్ నగర్ లో అక్రమ నిర్మాణం చేపట్టిన అంశంపై ప్రశ్నించి నందుకుగాను ఉపేంద్ర బాయ్ పై కేసు పెట్టడం జరిగిందని వినతిపత్రంలో తెలిపారు. ఇదే అంశంపై యాకూబ్ అనే వ్యక్తి ఉపేంద్ర భాయ్ పై దుష్ప్రచారం సాగించిన వైనాన్ని ప్రస్తావించారు. వీటన్నిటిపై రాష్ట్ర మహిళా కమిషన్ న్యాయం చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంలో గల రామచంద్రయ్య నగర్ ప్రాంతానికి చెందిన బానోత్ కళావతి పైనే కాకుండా ఆమె తమ్ముడు వీరన్న అక్క ఏరమ్మ తల్లి వాల్పి అత్త బుజ్జి లను అమానుషంగా అకారణంగా విచక్షణ రహితంగా కర్రలతో దాడులకు పాల్పడిన నిందితులు నరేష్ ఆయన భార్య కావ్య స్నేహితుల వంశీ నవీన్ వంశీ తల్లి లక్ష్మి లపై న్యాయ విచారణ జరిపి చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఈ విషయంలో కానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ బాధితులని రాత్రిపూట పోలీస్ స్టేషన్కు పిలిపించి కేసును విద్యా చేసుకోమని లేని పక్షంలో అంటూ అంచుత వ్యాఖ్యలు చేసిన దానిపై కూడా దృష్టి సారించి చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. పువ్వాడ ఉదయ నగర్ లోనే గత 11 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న ఏ యమునా ఎం వనజ ఏ కళావతి ఏ సరోజినీకే రేణుక బి శ్రీకాంత్ బి నాగేంద్ర కు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వాటికి వెంటనే ఇంటి నెంబర్లు కూడా మంజూరు చేయాలని ఈ విషయంలో మహిళా కమిషన్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. నగరంలోని రామచంద్రయ్య ప్రాంతంలో కళావతి బుజ్జి ఏరమ్మ ఈరన్న అనే ఈ లబ్ధిదారులకు మొదటి దప్తాలో ఇందరమ్మ ( అక్టోబర్ 20 24) ఇల్లులను ఆనాడు జరిగిన ప్రజా పాలనలో పేదలను చదివి ఎంపిక చేశారు. ఈనాటికి వారికి ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించలేదు ఈ విధంగా ఖమ్మం జిల్లాలో మహిళలను వేధిస్తూ నిర్లక్ష్యానికి అన్యాయానికి పాల్పడుతున్న సంబంధిత అధికారులపై అనాధికారులపై చర్యలు చేపట్టాలని సమర్పించిన వినతిపత్రంలో బాధితులు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ విజయలక్ష్మి కు వినతిపత్రం అందజేశారు. మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత సహకారంతో బాధితులు వినతి పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్యునాయక్, వీరనారీ మణుల హాస్య సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి బాధితులు జహీదా బేగం కళావతి వీరమ్మ సరోజిని నాయకురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట మర్చిపోయిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**100 రోజుల్లో ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తానన్న హామీ ఏమైంది?**

**బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరగలేదనడం హాస్యాస్పదం**

**: మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి**

**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 07 (తొలి వార్త) జిల్లా ప్రతినిధి :** "అబద్ధాలకు కేరాఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య" అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆలేరును 100 రోజుల్లో రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.. ఆ హామీ ఏమైందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఆలేరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టేలా మాట్లాడటం సరికాదన్నారు. "100 రోజుల్లో ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తానని హామీ ఇచ్చారు.. ఇప్పటికి 100 రోజులు కాలేదా?" అని బీర్ల ఐలయ్యను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. రోడ్లు, సాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు తదితర రంగాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు మరచిపోలేదన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో



ఆలేరులో అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఆమె ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, ముఖ్యంగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. "ప్రజలు హామీలను నమ్మి ఓట్లు వేశారు. ఇప్పుడు ఆ హామీల అమలుకు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది. గత



ప్రభుత్వాన్ని నిందించడం మానేసి, ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ఎమ్మెల్యే ప్రజలకు చెప్పాలి" అని సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. కళ్ళు లేని కబోధులకు అభివృద్ధి కనపడదని హెద్దేవా చేశారు.ఈ సమావేశం లో మాజీ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మున్సిపల్ కౌన్సిలర్లు బీధని కళ్యాణి మధు, పాకాల మోనీక హరీష్ హరీష్, టంగుటూరు సర్పంచ్ జుకంటి అనిల్, కోలును పాక సర్పంచ్ బేధర బోయిన యకమ్మ,నాయకులు జల్లి నర్సిహులు, బింగి రవి, పంతం కృష్ణ, కుండే సంపత్, వెంకటేష్, పరిదే సంపత్ ఉన్నారు.

## లక్ష్మీపురంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసుల ప్రత్యేక చర్యలు

**రోడ్డు ఇరువైపులా 10 'నో పార్కింగ్' బోర్డుల ఏర్పాటు..**

**అక్రమ పార్కింగ్‌పై ఉక్కుపాదం**

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి ఎస్‌హెచ్ఓ మేడా ప్రసాద్**

**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగస్టు 7 ( తొలివార్త ) :** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో లక్ష్మీపురం ప్రధాన రహదారిపై రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అడ్డుకట్ట వేసేందుకు బూర్గంపాడు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రహదారి ఇరువైపులా వాహనాలను ఇష్టానుసారంగా నిలిపివేయడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 'నో పార్కింగ్' బోర్డులను ఏర్పాటు చేశారు. మొత్తం పది బోర్డులను ఏర్పాటు చేసి వాహనదారులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ప్రధాన రహదారిపై అక్రమంగా వాహనాలను నిలిపివేయడం వల్ల తరచూ రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పాటు పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో రహదారిపై వాహనాల రాకపోకలు




సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు. 'నో పార్కింగ్' ప్రాంతాల్లో వాహనాలను నిలిపే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బూర్గంపాడు ఎస్‌హెచ్ఓ మేడా ప్రసాద్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రహదారులపై వాహనాలను అడ్డదిడ్డంగా నిలిపి ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. పోలీసుల చర్యలకు ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్సై నాగ బిక్షం కూడా పాల్గొన్నారు. ప్రజల సహకారంతోనే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు నిబంధనలు పాటిస్తూ రహదారులపై క్రమశిక్షణతో ప్రయాణించాలని సూచించారు. ప్రజల భద్రత, సురక్షితమైన రాకపోకలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణే లక్ష్యంగా పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నారని తెలిపారు. లక్ష్మీపురంలో పోలీసులు చేపట్టిన ఈ చర్యలతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ రద్దీ కొంతమేర తగ్గి, రాకపోకలు సులభతరం అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్త నకిరిపేట అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవం

**అంగన్వాడి టీచర్ కే నాగమణి ఆధ్వర్యంలో**





**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగస్టు 7 ( తొలి వార్త ) :** బూర్గంపాడు మండలం కొత్త నకిరేపేట (వుడ్ యార్డ్ ఎస్టీ కాలనీ) అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ పులిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్ కే నాగమణి ఆధ్వర్యంలో మహిళలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీచర్ మాట్లాడుతూ తల్లిపాలు ప్రతి శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరం. పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువుకు సంపూర్ణ రోగనిరోధక శక్తి లభిస్తుంది. తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారు. ప్రతి తల్లి తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించి ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గర్భిణీలైన పోడియం సంధ్య, ఎల్లబోయిన సమీరా కు సాంప్రదాయ బద్ధంగా శ్రీమంతం నిర్వహించి ఆశీర్వదించారు. తల్లి బిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉండాలని పసుపు ,కుంకుమ ,గాజులు అందించి శుభాకాంక్షలు తెలిపినారు. బాలింతరాలైన మడకం రోజాకు తగు సూచనలు చెప్పినారు. ఈ కార్యక్రమానికి టీచర్ కే నాగమణి తో పాటు ఏఎన్ఎం దీపిక , ఆశ వర్కర్లు తాటి ఈశ్వరమ్మ, భద్రమ్మ, మహిళలు పాయం కృష్ణవేణి, మడకం శాంత, కోర్స భద్రమ్మ, బచ్చల నాగలక్ష్మి, పాయం స్వాతి అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంత చేసినారు .

## డోక్రా మహిళలకు ఫైనాన్షియల్ లీటరసీ సర్వే



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగస్టు 7 ( తొలి వార్త ) :** బూర్గంపాడు మండల పరిధి గుట్ట లక్ష్మీపురం గ్రామంలో మహిళా సమైక్య నుండి క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గా తాటివారమ్మ నిర్వహించారు. ఒక వ్యక్తికి డబ్బు పొదుపు పెట్టుబడులు మరియు అప్పుల నిర్వహణపై అవగాహన తెలుసుకునే సర్వే. ఇది ప్రజల ఆర్థిక పరిజ్ఞానాన్ని అంచనా వేయడానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) నిర్వహిస్తోంది. దీని యొక్క ఉద్దేశం ప్రజల ఆర్థిక నైపుణ్యాలను గుర్తించడం, ప్రజలు ఏ విషయాల్లో నష్టపోతున్నారు కనిపెట్టడం, డోక్రా మహిళలకు ఆర్థిక అవగాహన కార్యక్రమాలు గురించి తెలియజేయడం. డోక్రా మహిళల్లో పొదుపు ఎలాంటి మార్గాలు ఎంచుకోవాలో తెలియజేయడం ఈ సర్వే యొక్క ఉద్దేశం. ఇది సెర్ప్ వారి సహకారం తో బూర్గంపాడు మండల మహిళా సమైక్య వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుట్ట లక్ష్మీపురం ద్వాక్రా మహిళలు ఉకం లక్ష్మి ,పాయం స్వాతి, సోయం జయమ్మ, మడకం కృష్ణమ్మ, మెండి రజిని, పాయం సుజాత, తాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత తెల్లని పెయింట్.. ఏసీలు లేకుండానే చల్లదనం!

**ఏసీ అవసరం తగ్గించే అల్ట్రా-వైట్ పెయింట్‌ను అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తలు**

**సూర్యరశ్మిలో 98.1 శాతం వరకు వెనక్కి పంపే ప్రత్యేక సామర్థ్యం**

**బేరియం సల్ఫేట్ మిశ్రమంతో ఈ పెయింట్‌ను తయారు చేసిన పర్డ్యూ వర్సిటీ ఇంజనీర్లు**

**ఈ పెయింట్ పూసిన ఉపరితలాలు పరిసరాల కన్నా 4.5జీజ చల్లగా ఉండటం గుర్తింపు**

**విద్యుత్ లేకుండా భవనాలను చల్లగా ఉంచే ఈ టెక్నాలజీపై పేటెంట్ కోసం దరఖాస్తు**



వాతావరణ మార్పులతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్న వేళ, ఎయిర్ కండిషనర్ల (ఏసీ) వాడకం విపరీతంగా పెరిగింది. ఇది ఓ వైపు విద్యుత్ వినియోగాన్ని, మరోవైపు పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా అమెరికాలోని పర్డ్యూ విశ్వవిద్యాలయ ఇంజనీర్లు ఒక అద్భుతమైన ఆవిష్కరణ చేశారు. విద్యుత్ అవసరం లేకుండానే భవనాలను చల్లబరిచే ఒక ప్రత్యేకమైన "అల్ట్రా-వైట్" పెయింట్‌ను వారు అభివృద్ధి చేశారు. ఈ పెయింట్, సూర్యరశ్మిలో ఏకంగా 98.1 శాతాన్ని వెనక్కి పంపగలదని పరిశోధనల్లో తేలింది. ఇది ప్రపంచంలోనే అత్యంత తెల్లని పెయింట్.

### ప్రత్యేకతలు, పనితీరు

సాధారణంగా మార్కెట్లో లభించే వైట్ పెయింట్లు 80 నుంచి 90 శాతం సూర్యరశ్మిని మాత్రమే పరావర్తనం చెందిస్తాయి. కానీ, పర్డ్యూ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ఈ పెయింట్ వాటికంటే ఎంతో శక్తిమంతమైనది. ప్రయోగశాల పరీక్షల్లో ఇది 98.1 శాతం సౌర వికిరణాన్ని పరావర్తనం చేయడమే కాకుండా, ఉష్ణాన్ని గ్రహించకుండా అంతరిక్షంలోకి తిరిగి పంపే సామర్థ్యాన్ని (ఇన్‌ఫ్రారెడ్ ఎమిషన్) కూడా కలిగి ఉందని రుజువైంది. బయట జరిపిన పరీక్షల్లో, ఈ పెయింట్ పూసిన ఉపరితలాలు పగటిపూట తీవ్రమైన ఎండలో సైతం పరిసరాల ఉష్ణోగ్రత కంటే సుమారు 4.5 డిగ్రీల సెల్సియస్ చల్లగా ఉన్నట్లు గుర్తించారు. సూర్యాస్తమయం తర్వాత ఈ వ్యత్యాసం మరింత పెరిగి, దాదాపు 10.5 డిగ్రీల సెల్సియస్ వరకు చల్లగా ఉండటం విశేషం. సుమారు 1000 చదరపు అడుగుల పైకప్పుకు ఈ పెయింట్ వేస్తే, అది 10 కిలోవాట్ల శీతలీకరణ శక్తిని అందిస్తుందని అంచనా. ఇది చాలా ఇళ్లలో వాడే ఏసీల సామర్థ్యానికి సమానం.

### టెక్నాలజీ వెనుక రహస్యం

ఆరేళ్ల పాటు వందకు పైగా పదార్థాలపై పరిశోధనలు చేసిన తర్వాత, శాస్త్రవేత్తలు ఈ పెయింట్ తయారీలో కీలకమైన పదార్థంగా బేరియం సల్ఫేట్ ను ఎంచుకున్నారు. కాంతిని వెదజల్లే అద్భుతమైన లక్షణాలు దీనికి ఉన్నాయి. సూర్యకాంతిలోని విభిన్న తరంగదైర్ఘ్యాలను సమర్థంగా పరావర్తనం చేసేందుకు, బేరియం సల్ఫేట్ అణువులను వేర్వేరు పరిమాణాల్లో కలిపి ఈ మిశ్రమాన్ని రూపొందించారు. దీనివల్ల పెయింట్ మన్నికగా ఉండటమే కాకుండా, సులభంగా పూసేందుకు వీలుగా ఉంటుంది. ఈ పరిశోధన వివరాలు "ఏసీఎస్ అప్లైడ్ మెటీరియల్స్ & ఇంటర్‌ఫేసెస్" జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ టెక్నాలజీకి పేటెంట్లు పొందేందుకు శాస్త్రవేత్తలు ఇప్పటికే దరఖాస్తు చేశారు. పర్డ్యూ కూలింగ్ టెక్నాలజీస్ రీసెర్చ్ సెంటర్, యూఎస్ ఎయిర్ ఫోర్స్ ఆఫీస్ ఆఫ్ సైంటిఫిక్ రీసెర్చ్ ఈ ప్రాజెక్టుకు మద్దతునిచ్చాయి. త్వరలోనే ఈ పెయింట్‌ను వాణిజ్యపరంగా మార్కెట్లోకి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే, ముఖ్యంగా ఉష్ణమండల దేశాల్లో విద్యుత్ ఖర్చును, కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించే అవకాశం ఉంది.

